Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise.

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 4] AMARAVATI, SATURDAY, 18th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 18th March, 2023.

### L. A. Bill No. 4 of 2023

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS ACT, 1971.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 1st February, 2023.

2. In the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971, (herein after referred to as the principal Act), in section 2,- Amendment of Section 2. Act 26 of 1971.

(i) after clause (l)(f), the following shall be added, namely,-

"Certificate of Ownership" means the certificate of Ownership issued under Sec 6-A for

1. The lands located in the Gramakantam and non-agricultural lands in the village and/or

2. Lands located in the Urban Local Bodies.

(ii) The existing clause (4a) shall be renumbered as clause (4b).

(iii) Before the clause (4b), as so renumbered, the following clause shall be inserted namely,-

"Land in Urban Local Body" means land, including building thereon, agricultural and non-agricultural lands located within the limits of the urban local body.

**Explanation:-** The term Building shall be assigned the same meaning as contained under respective enactments under which Urban Local Bodies are constituted.

(iv)After clause (11), the following shall be inserted namely,-

"(11a). "Urban Local Body" means the areas comprising of "Municipality' "Nagar Panchayat" "Local Area" "Transitional Area" as defined in Andhra Pradesh Municipalities Act, 1965 and the area comprising of "Larger Urban Area" "Corporation" as defined in Andhra Pradesh Municipal Corporations Act, 1994, Vijayawada Municipal Corporation Act, 1981 and Visakhapatnam Municipal Corporation Act, 1979.".

Amendment of section 3(B).

3. In the principal Act, after section 3A, the following shall be added, namely, -

"3B. The procedure prescribed under sub-section (1) and (2) of section 3 Mutatis Mutandis shall be followed for preparation and updating of Record of Rights in all lands in Urban Local bodies and as further prescribed.".

Amendment of section 4.

4. In the principal Act, in section 4, after sub-section (3), the following shall be added, namely

"(4). Acquisition of rights in land in urban local body to be intimated: The acquisition of rights in respect of ownership of land in Urban Local Body shall be intimated to the Tahsildar within Sixty(60) days from the date of such acquisition and the said Tahsildar shall give or send a written acknowledgement of the receipt of such intimation to the person making it.".

Amendment of section 6.

5. In the principal Act, in section 6A, after sub-section (5), the following shall be added, namely, -

"6A (6). Any person claiming title deed cum pass book of any agricultural land or certificate of Ownership of non- agricultural land and buildings in the limits of urban local body shall make the application as prescribed in Section 6A (1) and 6A (2), which shall be acted upon in the manner prescribed under the Act and the Rules.".

"6A (7). An appeal against any order passed by the Tahsildar under this Section lies to the concerned Revenue Divisional officer within Thirty (30) days of the date of communication of the order.".

6. In the Principal Act, in Section 9, after the expression "section 3,5,5A or 5B", the expression "and 6A" shall be added. Amendment of section 9.

7. In the principal Act, in section 11 (2)(bb), after the words "title deeds and pass books" the words "and certificate of ownership" shall be added. Amendment of section 11(2)bb).

8. In the principal Act, after section 11, the following shall be added namely, -

"11A. Notwithstanding anything contrary contained in any law for the time being in force governing the urban and rural local bodies in the State, the provisions of the Act, shall apply in regard to matters specifically provided for under this Act.".

9. (1) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2023, is hereby repealed. Repeal and savings. Ordinance No. 2 of 2023.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

(2) (a) Any person claiming [illegible] pass book of any agricultural land or certificate of Ownership of non-agricultural land and buildings in the limits of urban local body, shall make the application as prescribed in Section 5 (1) and 5A (2), which shall be acted upon in the manner prescribed under the Act and the Rules.

5A (3) An appeal against an order passed by the Tahsildar under this Section lies to the concerned Revenue Divisional Officer within Thirty (30) days of the date of communication of the order.

6 In the Principal Act, in Section 7, after the expression [illegible] 5, 5A or 5B", the expression "and 6A" shall be added.

7 In the Principal Act, in section 11 (2)(b), after the words "title deeds and pass books" the words "and certificate of ownership" shall be added.

8 In the Principal Act, after section 11, the following shall be added namely:-

"11A. Notwithstanding anything contrary contained in any law for the time being in force governing the urbanised land/local bodies in the State, the provisions of this Act shall apply in regard to the matters specifically provided for under this Act."

9 (1) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2023 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The State Government has undertaken comprehensive review of the existing ROR Act limited to and in relation to the lands in the village and have also introduced provisions to empower the respective competent authority to issue documents of title and possession including limits of certificate of ownership in regard to all lands, including non-agricultural lands and Gramakantam lands within a village.

The corresponding provisions are also required to be introduced in respect of the lands in the limits of urban Local Bodies. This is so in view of the fact that the owners of land/buildings within the limits of ULBs, save and except for the property tax receipts, do not have any documents certifying their ownership or possession duly issued by the respective Urban Local Bodies. The details of ownership and possession which are required to be collated for the purposes of computing property tax are drawn from various revenue authorities. However, in order to empower the Urban Local Bodies to have an in-house process of issuance of certificates ownership, from the records which are available with the revenue establishment of the State the present proposed statutory amendments are necessary to be made.

To give effect to the above decision, it has been decided to amend the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971, suitably.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.2 of 2023) was promulgated by the Governor on 28th January, 2023 which was published in Andhra Pradesh Gazette dated 1st February, 2023.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 3 and 5 of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly procedural in nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 18వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 4వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుపుస్తకముల చట్టము, 1971ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుపుస్తకముల (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 1 ఫిబ్రవరి, 2023వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుపుస్తకముల చట్టము, 1971 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1971లోని 26వ చట్టము.

(i) ఖండము (1)(ఎఫ్) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"యాజమాన్య ధ్రువపత్రము" అనగా 6ఏ పరిచ్ఛేదము క్రింద ఈ క్రింది వాటి కొరకు జారీచేసిన యాజమాన్య ధ్రువపత్రము అని అర్థము.

1. గ్రామ కంఠంలో ఉన్న భూములు మరియు గ్రామములోని వ్యవసాయేతర భూములు మరియు/లేదా

2. పట్టణ స్థానిక సంస్థలలో ఉన్న భూములు.

(ii) ప్రస్తుతమున్న ఖండము (4ఎ)ను ఖండము (4బి)గా తిరిగి సంఖ్య వేయవలెను.

(iii) అట్లు తిరిగి సంఖ్య వేయబడిన ఖండము (4బి) ముందు ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"పట్టణ స్థానిక సంస్థలో భూమి" అనగా అట్టి భూమిపై ఉన్న భవనముతో సహా, పట్టణ స్థానిక సంస్థ హద్దులలో ఉన్న వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూములు అని అర్థము.

విశదీకరణ:- భవనము అను పదము, పట్టణ స్థానిక సంస్థలు వేటి క్రింద ఏర్పాటు చేయబడినవో అట్టి సంబంధిత శాసనములలో ఉన్న అదే అర్థమును ఒసగబడవలెను.".

(iv) ఖండము (11) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(11ఎ). "పట్టణ స్థానిక సంస్థ" అనగా ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో నిర్వచించినట్లు "పురపాలిక" "నగర పంచాయతీ" "స్థానిక ప్రదేశం" "పరిణామకాల ప్రదేశం"తో కూడి ఉన్న ప్రాంతములు మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1994, విజయవాడ పురపాలక కార్పొరేషను చట్టము, 1981 మరియు విశాఖపట్టణం పురపాలక కార్పొరేషను చట్టము, 1979లో నిర్వచించినట్లుగా "పెద్ద పట్టణ ప్రదేశం" "కార్పొరేషను"తో కూడి ఉన్న ప్రాంతము అని అర్థము.".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 3ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"3బి. పట్టణ స్థానిక సంస్థలలోని భూములలో మరియు తదుపరి విహితపరచినట్లుగా హక్కుల రికార్డును తయారుచేయుటకు మరియు తాజాపరచుటకు, అవసరమైన మార్పులతో 3వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2) క్రింద విహితపరచిన కార్యవిధానమును అనుసరించవలెను.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (3) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(4). పట్టణ స్థానిక సంస్థలోని భూమిలో హక్కుల ఆర్జనను తెలియజేయుట: పట్టణ స్థానిక సంస్థలోని భూమి యాజమాన్యమునకు సంబంధించి హక్కుల ఆర్జనను, అట్టి ఆర్జన తేదీ నుండి అరవై (60) దినములలోగా తహశీల్దారుకు తెలియజేయవలెను మరియు సదరు తహశీల్దారు వ్రాతపూర్వకమైన తిరుగు రసీదును అట్లు తెలియజేసిన వ్యక్తికి ఈయవలెను లేదా పంపించవలెను.".

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టములోని 6ఏ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (5) తరువాత ఈ క్రింది వాటిని చేర్చవలెను, అవేవనగా,-

"6ఏ(6). పట్టణ స్థానిక సంస్థ హద్దులలో ఏదేని వ్యవసాయ భూమి యొక్క హక్కు దస్తావేజు కమ్ పాసుబుక్కు లేదా వ్యవసాయేతర భూమి మరియు భవనముల యాజమాన్య ధ్రువపత్రమును క్లెయించేయు ఎవరేని వ్యక్తి, పరిచ్ఛేదము 6ఏ(1) మరియు 6ఏ(2)లో విహితపరచిన విధముగా దరఖాస్తు చేసుకొనవలెను. దానిపై ఈ చట్టము మరియు నియమముల క్రింద విహితపరచిన రీతిలో చర్య తీసుకొనవలెను.".

"6ఏ(7). ఉత్తరువు పంపిన తేదీ నుండి ముప్పై (30) దినములలోగా, ఈ పరిచ్ఛేదము క్రింద తహశీల్దారు జారీచేసిన ఏదేని ఉత్తరువుపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి అపీలు దాఖలు చేయవచ్చును.".

9వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని 9వ పరిచ్ఛేదములో "3,5,5ఏ లేదా 5బీ పరిచ్ఛేదము" అను పదబంధము తరువాత "మరియు 6ఏ" అను పదబంధమును చేర్చవలెను.

11వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టములోని 11(2)(బిబి) పరిచ్ఛేదములో "హక్కు దస్తావేజులు మరియు పాసుబుక్కులు" అను పదముల తరువాత "మరియు యాజమాన్య ధ్రువపత్రము" అను పదములను చేర్చవలెను.

11ఏ అను పరిచ్ఛేదమును చొప్పించుట.

8. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"11ఏ. రాష్ట్రములోని పట్టణ మరియు గ్రామీణ స్థానిక సంస్థలను నిర్వహించుచున్న ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని శాసనములో అందుకు విరుద్ధముగా ఏమివున్నప్పటికీ, ఈ చట్టపు నిబంధనలు, ఈ చట్టము క్రింద నిర్దిష్టముగా నిబంధించిన విషయములకు సంబంధించి వర్తింపచేయవలెను.".

9. (1) ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు మినహాయింపులు.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను. 2023లోని 2వ అధ్యాదేశము.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్ర ప్రభుత్వము, గ్రామములోని భూములకు పరిమితమైన మరియు వాటికి సంబంధించి ప్రస్తుత ఆర్ఓఆర్ చట్టమునకు సమగ్ర సమీక్షను చేపట్టినందున మరియు గ్రామములోని వ్యవసాయేతర భూములు మరియు గ్రామ కంఠం భూములతో సహా అన్ని భూములకు సంబంధించి యాజమాన్య ధ్రువపత్రపు పరిమితులతో సహా హక్కు మరియు స్వాధీన పత్రములను జారీ చేయుటకై సంబంధిత సమర్థ ప్రాధికారికి అధికారమిచ్చుటకుగాను నిబంధనలను కూడా ప్రవేశ పెట్టినది.

పట్టణ స్థానిక సంస్థల హద్దులలోని భూములకు సంబంధించి కూడా అందుకు అనుగుణమైన నిబంధనలను ప్రవేశపెట్టవలసిన అవసరమున్నందున, యుఎల్‌బిల హద్దులలో ఉన్నట్టి భూమి/ భవనముల యజమానులు, ఆస్తి పన్ను రసీదులు వినా మరియు తప్ప, సంబంధిత పట్టణ స్థానిక సంస్థలచే తగురీతిగా జారీచేయబడిన తమ యాజమాన్య లేదా స్వాధీనమును ధ్రువీకరించే ఏవేని పత్రములను కలిగియుండలేదన్న వాస్తవము దృష్ట్యాను, ఆస్తి పన్నును లెక్కవేయు నిమిత్తం సేకరించుటకు అవసరమగునట్టి యాజమాన్యపు మరియు స్వాధీనపు వివరములను వివిధ రెవెన్యూ ప్రాధికారుల నుండి తీసుకొనవలసి వస్తున్నందున, రాష్ట్ర రెవెన్యూ సిబ్బంది వద్ద లభ్యంగా ఉన్న రికార్డుల నుండి యాజమాన్య ధ్రువపత్రమును జారీచేయు ఒక అంతర్గత ప్రక్రియను కలిగియుండడానికై పట్టణ స్థానిక సంస్థలకు అధికారమును ఇవ్వడానికిగాను ప్రస్తుత ప్రతిపాదిత శాసనపరమైన సవరణలను చేయుట అవసరమై ఉన్నది.

వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూములతో సహా గ్రామములలోని భూముల విషయములో అదే విధమైన చర్యలకు నిబంధన చేయునపుడు, 2021లోని 33వ చట్టమునకు సవరణను అనుసరించి తగిన నిబంధనలు, యంత్రాంగము మరియు కార్యవిధానములను ఏర్పాటు చేసినందున మరియు పట్టణ స్థానిక సంస్థలకు కూడా అవసరమైన మార్పులతో దానిని వర్తింపచేయుటకు ఈ ప్రతిపాదన క్రింద తదుపరి సవరణలను ప్రతిపాదించడమైనది.

డబ్ల్యుపి 21689/1999లోని రత్నమ్మ వర్సెస్ ఆర్‌డిఓ ధర్మవరం కేసులో, పరిచ్ఛేదము 5 మరియు 6ఏ క్రింద చర్య ఏకపక్షంగాను మరియు పరస్పరం ఆధారపడి ఉన్నట్టిదిగాను లేదని గౌరవ ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడినట్లుగా దృష్టికి వచ్చినందున మరియు అందువలన ఇప్పటివరకు అందుబాటులో లేని 6ఏ పరిచ్ఛేదము క్రింద అపీలు పరిహారమును ఈ చట్టములో పొందుపరచవలసి ఉన్నది.

గౌరవ ఉన్నత న్యాయస్థానము అవలోకించినట్లుగా పట్టాదారు పాసుబుక్కు అంశముపై ప్రతిపాదించుచున్న అపీలు నిబంధనయే కాకుండా ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువులలోని పరిశీలనల ననుసరించి, ఈ చట్టములోని నిబంధనలలో దేనిపైన అయినా తహశీల్దారు జారీచేసిన ఉత్తరువులపై రెవెన్యూ డివిజనలు అధికారికి చేసిన అపీలుకు సంబంధించి ఏదేని సందిగ్ధతను తొలగించడానికై చట్టములోని 6ఏ పరిచ్ఛేదమునకు ఒక కొత్త ఉప-పరిచ్ఛేదమును చొప్పించుటకు ప్రతిపాదించడమైనది.

పై నిర్ణయమును అమలుచేయుటకై ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 28, జనవరి 2023వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను ఆంధ్రప్రదేశ్ గెజెటునందు 1, ఫిబ్రవరి 2023వ తేదీన ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

బిల్లులోని ఖండములు 3 మరియు 5 నందు నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది మరియు అట్లు చేయబడిన అధిసూచనలన్నీ చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.